# ముసలిబేరం

## షణ్ముఖశ్రీ




ఆ రోజు ఆదివారం. ఏ వారమైనా ఆనందరావుకు ఒకటే. రిటైరై ఆరువారాలయింది. ఈ ఆరువారాలూ దిక్కుతోచక బిక్కుబిక్కు మంటూ చదివిన పేపర్నే పదిసార్లు చదువుతూ, కాలకృత్యాల్ని, దైవధ్యానాల్ని కాలాతిక్రమణంతో చేసుకుంటూ, ఇల్లాలు ఇందుమతితో, మతిలేనివాడిలా వాగ్వివాదానికి దిగుతూ, అధికప్రసంగాలు చేస్తూ, కాలాన్ని దొర్లిస్తున్నాడు. ఉన్న నలుగురు పిల్లలూ తలో దిక్కూ పోయి, ఎవరి సంసార గోలతో వాళ్ళున్నారు. ఆయన, ఆమె మాత్రం సొంత ఇంటిలో సొమ్మసిల్లిపోతున్నారు.

తొమ్మిది గంటలు కావస్తోంది. 'స్నానానికి లేస్తారా' అన్న కేకతో వరండాలో వాలుకుర్చీలో కూర్చున్న ఆనందరావు పేపరు మడిచి లేవబోయాడు. ఇంతలో 'కూరగాయలు కావాలాండీ!' అంటూ సుమారు నలభై ఏళ్ళ ఆమె కూరల బుట్ట నెత్తిమీద పెట్టుకొని గేటు తీసుకొని లోపలికి వచ్చింది. ఆ మనిషిని ఇన్నాళ్ళుగా చూసింది లేదు. మెత్తగా నాజూకుగా ఉంది. క్షణకాలం రెప్పవేయకుండా ఆమెనే చూశాడు. ఆ తరువాత వెంటనే తేరుకొని 'కూరలేమన్నా కావాలటోయ్' అంటూ లోనికి కేకవేశాడు.

"కావాలటోయ్ ఏమిటండీ! నిన్నటి రెండు ములక్కాడలూ సాంబారులో చీకారుగా. తీసుకోండి. తీసుకోండి" అంది ఇందుమతి లోపల్నుంచే చికాకుగా.

"తీసుకుంటున్నాన్లే" అంటూ కుర్చీలోంచి లేచాడు ఆనందరావు.

"ఏం కూరలున్నాయమ్మా?" అడిగాడు.

"తట్ట దించండి చూద్దురుగాని" అంది ఆమె.

ముఖం చూస్తే మొగుడులేని సూచన. వయసు చూస్తే ముడతలు పడని పొంగు. ఛాయ చూస్తే ఎరుపు. చీర మాత్రం బొడ్డుకిందకు కట్టింది. అలంకరణ విషయంలో చాలా శ్రద్ధ తీసుకొనే మనిషిలా ఉన్నందున ముసలీ ముతుకా అన్న భేదం లేకుండా అందర్నీ ఇట్టే ఆకర్షించి ఆకట్టుకునేలా ఉంది. ఆహాహా తన చిన్ననాటి రోజులకూ, ఈ రోజులకూ మోజులలో, పోజులలో ఎంత తేడా! ఎంత షోగ్గా తయారై వస్తున్నారు. సినిమా, టీవీల పుణ్యామా అని అన్ని వర్ణాల్లోని ఆడవాళ్ళూ దాదాపుగా చాలామంది రకరకాల భంగిమలలో, బొడ్డు కిందకు చీరలూ, ఓర చూపులూ, నాజూకు నడుముతో వయ్యారంగా నడుస్తూ నవనాగరికతను పెంచుకుంటున్నారు. అప్పట్లో ఇవన్నీ ఎవరికి తెలుసు. ఈ మనిషిని చూస్తే కొత్తగా కూరల వ్యాపారంలోకి వచ్చినట్లుంది. ఆలోచించుకోవడానికీ, ఆనందించడానికీ మంచి కాలక్షేపమే దొరికిందనుకుంటున్నాడు. అదేపనిగా తన్నే చూస్తూ మాటా పలుకూ లేకుండా ఉన్న ఆనందరావును చూస్తూ "ఏంటండీ ఆలోచిస్తున్నారు, కూరలొద్దా? ఏ సంగతీ చెబితే నేవెళ్తాగా" తిరిగి అందామె.

"ఆ! ఆ! కావాలి. కావాలి" అన్నాడు కాస్త తేరుకొని.

"అయితే తట్ట దించండి" అందామె.

ఆనందరావు ఆమెతట్ట దించేటప్పుడు అతని చెయ్యి ఆమె బొడ్డుకు కొద్దిగా తగిలింది. ఆమె ఏమన్నా అనుకున్నదేమోనని హడలి చచ్చాడు. కానీ, అలాంటి సూచనలేవీ కనబడకపోవడంతో 'హమ్మయ్య' అనుకున్నాడు.

"ఇహ చూసుకోండి ఏం కావాలో" అందామె.

"వంకాయలు ఎలా పావు కిలో?" అన్నాడు.

# నా పల్లెకేమయింది?

సంక్రాంతి వస్తున్నదంటే
పల్లెకు మహా సంబరం
రైతన్న గుండెలో గుబులు
ఇప్పుడు మాత్రం దిగులు
పుడమితల్లి కడుపు పంట పండి
శ్రమ చిందించిన చెమట ఫలం
ధాన్యం బస్తాలుగా ఇంటికొచ్చేది
పల్లె మొహం పున్నమి చంద్రుడయ్యేది
వెన్నెల బొమ్మలు చలిని పక్కకు నెట్టి
రంగవల్లుల పందిళ్ళు వేసేవి
గొబ్బెమ్మలకు పూలకుర్చీలు తీర్చేవి
హరిదాసు పాట పల్లె భూపాళమయ్యేది
బసవన్నలలోనూ ఏదో ఉత్సాహం
రంకెలేస్తూ పల్లె పొగరు తెల్పేవి
ఉబికిన అగ్గిబుగ్గలా భోగిమంట
కుర్ర గుండెల్లో వేడి పూసు అయ్యేది
పెద్ద పండుగ నాడు
జ్ఞాపకాల్లా మిగిలిపోయిన
పెద్దల ఆశీస్సుల కోసం
పల్లె తర్పణ తపన పడేది
పశువుల పండుగ నాడు
పల్లెలు ఆనంద సంద్రాలే
ఇప్పుడూ సంక్రాంతి వస్తూనే ఉంది
వైధవ్యం ప్రాప్తించిన తరుణిలా
సర్వం జూదంలో కోల్పోయిన ధర్మరాజులా
బంధాలను సంబంధాలనూ కాల్చేసి
కునుకు తీస్తున్న కురుక్షేత్రంలా
గుండెను మింగేసిన పట్టణీకరణలా
మమ్మీ డాడీలు ఆక్రమించిన
అమ్మ నాన్నల్లా
నా పల్లెకేమయింది?

\- మునిసుందరం

"నాల్గు రూపాయలండీ!" అంది.

"బండ్ల మీద రెండు రూపాయలకే ఇస్తుంటే అలా ఎక్కువ చెప్తావేంటి?" అన్నాడు.

"వాళ్ళు బండ్లు నెట్టుకుంటూ వస్తారు. నేను తట్ట నెత్తిన పెట్టుకొని నడిచి వస్తాను. నాకు మోత బరువెక్కువకదండీ అందుకే ఎక్కువ అడుగుతున్నాను. మీ బోటోళ్ళంతా ఏదోచూసీ చూడనట్టుగా నన్ను చూసి కొంటుంటేనేకదండీ, నా వ్యాపారం బంగారంలా సాగేది" అంటూనే ఓ కొంటెచూపు విసిరింది ఆయన కళ్ళలోకి. ఆయన తల తిరిగిపోయింది. ఇదెక్కడి చోద్యం. నెత్తిన పెట్టుకొని వస్తే ఒక రేటూ, నెట్టుకుంటూ వస్తే ఒక రేటా? ఏమైతేనే ఆమె చూపుకీ, ఆమె గుండెల మీద నుంచి ఎగదోసుకొస్తున్న ఆ బరువుల ఆనందానుభూతికీ తట్టుకోలేక, నోరు మూసుకొని, ఆమె చెప్పిన రేటుకే డబ్బులిచ్చి తీసుకున్నాడు. ఆ మైకంలో తూకాన్నీ పట్టించుకోక, కాయల్నీ మంచిగా ఏరుకోక, ఏమిటో అయిపోయాడు.

"ఇంకేం కావాలండీ?" అంది ఆమె తొలకరి జల్లులా చిరునవ్వు నవ్వి.

"ఇవాల్టికి చాలులే" అన్నాడు. అన్నీ ఒకేరోజు కొనడంకన్నా రోజుకొకటి కొంటుంటే రోజు వస్తుంటుంది కదా. తన కూర రసానుభూతి సాగుతుంటుంది కదా అనుకుంటూ.

"ఏం పేరో!" కుతూహలంగా అడిగాడు.

"మందమ్మ!" అంది కూరలు సర్దుకుంటూ, చీర సవరించుకుంటూ.

"పేరడిగానని ఏమనుకోకమ్మా! నా చిన్నతనంలో అయితే ఓ అమ్మాయ్! ఏయ్ కూరలూ! ఇలా రా! అని పిల్చేవాళ్ళం. ఇప్పుడలా కాదుగా, అందరికీ సమాన గౌరవాలూ, సమాన హోదాలూ.. పేరుతో పిలవక తప్పదు కదా! అందుకే అడిగాను." ఇకిలిస్తూ, ఇంకొంచెం ఇదిగా చూస్తూ.

"మనసులు కలవాలే కానీండీ, ఎలా పిలిస్తే ఏముందండీ! హోదాలూ, గీదాలూ ఎందుకండీ. నా అసలు పేరు మందాకిని అండీ, మావాళ్ళంతా చదువూ చట్టుబండలూ లేనిదాన్నని 'మందమ్మ' అని పిలుస్తా ఉండారండీ" అంది తన పేరు వివరిస్తూ.

"ఓ భేషైన పేరు. నేను మాత్రం మందాకినీ అనే పిలుస్తాను. నీ అందానికి తగ్గట్టు మీవాళ్ళు మంచి పేరే పెట్టారు. మందమ్మేమిటి? మందమ్మ. ఛీ! ఛీ! రోజూ వస్తూ ఉండు" అన్నాడు ముసిముసి నవ్వులు నవ్వుతూ.

"అయ్యో ఎందుకు రానండీ! మీలాగా బేరాలాడకుండా కొనే వాళ్ళుంటేనే కదండీ మా యాపారం బాగుండేది. ఎత్తండి మరి" అంది తట్టమీద చెయ్యేస్తూ మందాకిని.

"బాగానే బరువుంది" అంటూ తట్ట ఎత్తాడు ఆవందరావు. తట్ట ఎత్తేటప్పుడు అతని మోచేయి ఆమె కుడి వక్షోజంపైన కొద్దిగా రాసుకుంది. అప్పుడు కూడా ఆయనకు అదోరకమైన భయంతో చమటలు పోశాయి. ఆమె మాత్రం ఏం పట్టించుకోకుండా రెండు పిరుదుల్ని వదులొదులుగా కదిలిస్తూ గేటు దాటి వెళ్ళిపోయింది. తట్ట దించేటప్పుడూ, ఎత్తేటప్పుడూ ఆమెకు అతని చెయ్యి సహజంగానే తగిలింది. కావాలని ఆయన అలా చెయ్యలేదు. అయితే ఆ అనుభూతిని మాత్రం కావాలనే పదేపదే అనుభవిస్తున్నాడు.


"అయినయ్యా బేరాలు" అన్న కేకతో ఉలిక్కిపడి, తీసుకున్న వంకాయల్ని తన భుజం మీదున్న టవల్లో పోసుకొని వంటింట్లో ఇందుమతి కంటపడేలా కూరల బుట్టలో వేశాడు.

"స్నానం చేసి రండి' అన్న మాటతో బాత్‌రూమ్‌కు వెళ్ళాడు.

"అయిదు వంకాయల్లో మూడు పుచ్చులు. ఏం చెయ్యాలి. ఇవాళ ఆవకాయే గతి," అంది ఇందుమతి ఆ వంకాల్ని చూశాక.

"నన్నేం చేయమంటావ్? నాకేమో శుక్లం. ఆపరేషన్ చేయించుకోవాల్సి ఉండె. కళ్ళు మసక. నువ్వేమో తీసుకోవు. బేరాలు నావల్ల కాదంటావ్" అన్నాడు ఆనందరావు బాత్‌రూమ్‌లోంచే పెద్దగా.

"నిజమే మరి. అన్నీ ఆడాళ్ళే చేస్తుంటే, మీ మగాళ్ళెప్పుడూ రెస్టు తీసుకోవడమే. ఆ రోజులు పోయాయండోయ్. ఆడ, మగా అన్న తేడాల్లేవనీ, ఇద్దరూ సమానమేనని అందరూ అనడం వినడం





మదరాసు తెలుగు అభ్యుదయ సమాజం వారు ఇటీవల "తమిళనాడులో తెలుగుభాష క్షీణించడానికి కారణం ప్రజలా? ప్రభుత్వమా?" అనే అంశంపై చెన్నయ్‌లో నిర్వహించిన చర్చావేదికలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు, ప్రముఖులు. వి. రామచంద్ర చౌదరి, లోకయ్య నాయుడు, గుడిమెట్ల చెన్నయ్య, సి. శివశంకర్, పేరిశెట్ల భాస్కరుడుగార్లను చిత్రంలో చూడవచ్చు.

లేధా!'' హక్కులదాకా వెళ్ళింది ఇందుమతి. ఇంకా ఏమేమిటో ఉపన్యాస ధోరణిలో అంటుంటే స్నానం చెయ్యడం చికాకనిపించి, గబగబా బక్కెట్ నీళ్ళు వంటి మీద గుమ్మరించుకొని, సరిగా తుడుచుకోకుండా లోపలికొచ్చి పడ్డాడు ఆనందరావు.

* * *

సాయంత్రం ఆరు గంటలు కావస్తోంది. బయటకు వెళ్ళాలనిపించింది ఆనందరావుకు.

"నేనలా ఓంకారక్షేత్రం దాకా వెళ్ళొస్తాను'' అంటూ కదిలాడు.

"కాసేపాగితే నేనూ స్నానం చేసి వస్తాగా!'' అంది ఇందుమతి.

"ఈపాటికే పురాణం మొదలైయ్యుంటుంది. నువ్వు నిదానంగా రా!'' అంటూనే బయటపడ్డాడు ఆనందరావు. గుంటూరులోని బ్రాడీపేటలో ఓంకారక్షేత్రం చాలా ప్రసిద్ధికెక్కింది. రామనామ సప్తాహం జరుగుతోంది. దారి పొడుగునా తెలిసినవారి పలకరింపులతో ఆనంధరావు క్షేత్రం చేరేసరికి ఆరున్నరయింది. దేవతా దర్శనాలు ముగించుకొని, అక్కడ వేసిన కుర్చీలలో మగవాళ్ళవైపు కూర్చున్నాడు. ఆడవాళ్ళకు ఎడమవైపున వేసి ఉన్నాయి. ఇందుమతి వచ్చి కూర్చున్నా తనకు కనపడే వీలున్న ప్రదేశంలో కూర్చున్నాడు. మహాపండితుడొకాయన, పురాణం చక్కగా చెప్పుకుపోతున్నాడు. మనస్సనేది చంచలమైందనీ, ఆత్మసాక్షాత్కారాన్ని కోరేవారు దాన్ని అదుపులో పెట్టుకోవడం తక్షణ కర్తవ్యమనీ, ఆధ్యాత్మిక భావనతో మనసు లగ్నం చేయాలనీ, దానివలన పరధ్యానాల్ని వదలి, పరమేశ్వర ధ్యానాలు మొదలుపెడ్తామనీ, లేకుంటే ఈ అశాశ్వతమైన శరీరాన్ని సుఖాలవైపుకు మళ్లిస్తుందనీ, దాని వలన ఫలం శూన్యమనీ, ఇంకా ఏమిటేమిటో ఉదాహరణలను జోడిస్తూ వేదాంతాన్ని వేపుకు తింటున్నాడు. కొందరు శ్రద్ధగా వింటున్నారు.

"మనకు ఇంతగా నూరిపోస్తున్నాడు. ఈయన ఏమాత్రం ఆచరిస్తున్నాడో!'' అనుకుంటున్నారు కొందరు. మరికొందరు, ఆడ, మగ చెవులతో పురాణాన్ని వినీవిననట్లుగా వింటూ, కంటికి ఇంపైన వాళ్ళు కనిపిస్తుంటే కన్నార్పకుండా వాళ్ళ వంకే చూస్తున్నాడు. మధ్యమధ్యలో దేవతా దర్శనం చేసుకుంటున్నవాళ్ళు, మ్రోగిస్తున్న గంటల చప్పుడు వినవస్తోంది. సరిగ్గా అదే సమయంలో ఇందుమతి క్షేత్రంలోకి అడుగుపెట్టింది. ఆనందరావు ఆమెను చూశాడు. ఇందుమతి దేవతామూర్తులను దర్శనం చేసుకుంటున్న సమయంలో ఇంచుమించు ఆనందరావంతటి వయసున్న ఆయన ఇందుమతిని పలకరించాడు. ఆమెకూడా సంతోషంగా ఎన్నాళ్ళయిందో ఆయన్ని చూసినట్లుగా అన్నట్లు పలకరించింది. ఇదంతా ఆనందరావు గమనిస్తూనే ఉన్నాడు. మరి కాసేపట్లోనే ఇందుమతి ఆడవాళ్ళు కూర్చున్న చోటికి వచ్చి కూర్చుంది. ఆమె వెనుకనే ఆమెను పలకరించినాయన కూడా వచ్చి సరిగ్గా ఆనందరావు కూర్చున్న వెనుక వరుసలో కూర్చున్నాడు.

ఆనందరావుకు ఎంత ఆలోచించినా ఆయన ఎవరో గుర్తుకు రాలేదు. బహుశా ఇందుమతికి మాత్రమే తెలిసిన ఆయన అయి ఉంటాడు లెమ్మనుకొని సరిపెట్టుకున్నాడు. అయినా ఏదో తెలియని అనుమానం. మాటిమాటికీ వెనక్కి తిరిగి, ఆయన తనని చూడనప్పుడు ఆయన వైపే చూడసాగాడు. ఒకసారి అలా చూస్తున్నప్పుడు ఆయన ఇందుమతి వైపే చూస్తున్నాడు. దాంతో ఆనందరావుకు చిర్రెత్తిపోయింది. ఈ పురాణం ఎప్పుడయిపోతుందా? ఇంటికి ఎప్పుడు వెళ్తామా? ఇందుమతిని ఈయునగారి వ్యవహారాన్ని ఎప్పుడు అడిగి తెలుసుకుందామా అన్న ఆదుర్దా ఎక్కువవడంతో, ఆ చెబుతున్న పురాణంకన్నా, సొంత పురాణంతో మనసంతా నిండిపోయింది. ఇందుమతి మాత్రం ఇవేవీ పట్టనట్టు భక్తిశ్రద్ధలతో వింటోంది.

ఎనిమిది గంటలు కాగానే పురాణం చెప్పే ఆయన, టైము చూసుకొని, టక్కున ఆపేసి మంగళం పాడాడు. అంతే ఆడా, మగా అందరూ ఒకేసారి లేచారు. ఆనందరావు వెనకున్న ఆయన ఆనందరావుకన్నా ముందు లేచి, ఎలాగోలా ఇందుమతి దగ్గరకు చేరి 'వెళ్ళొస్తా'నని చెప్పి వెళ్ళాడు. మరో అయిదు నిమిషాల్లోనే ఆనందరావు కూడా ఇందుమతిని చేరాడు. ఇద్దరూ కలిసి ఇంటి దారి పట్టారు.

"జగన్నాథం అని ఆయన పేరు'' నడుస్తూనే దారిలో అంది ఇందుమతి.

"ఎవరూ?'' అన్నాడు ఆనందరావు.

"అదేనండీ మీ వెనకాల సీట్లోనే కూర్చున్నాడే ఆయన'' మళ్ళీ అంది. ఆహా ఇందుమతి కూడా పురాణం వింటూనే తన వెనకాల కూర్చున్న ఆయన్నే చూస్తోందన్నమాట అని అనుకున్నాడు ఆనందరావు.


చదవండి! చదివించండి!!

ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

జనవరి 2004 సంచిక




మార్కెట్‌లో ఉన్నది!



## ఇంతకీ ఏ రూటు?

**అం**దాన్నారబోయడంలో అరమరికలు లేకుండా నటించే భామ ఈషాకొప్పీకర్ కారణంగా నిర్మాతలు సందేహావస్థలో పడిపోతున్నారట. కొన్నిసార్లు 'ఎక్స్‌పోజింగ్‌కి సై' అంటూ మరుసటి రోజే 'ఇక నుంచీ నేను సాంప్రదాయకంగా నటిస్తా'నని ఇచ్చే స్టేట్‌మెంట్ల దెబ్బకి బిత్తరపోతున్నారట నిర్మాతలు. ఇంతకీ ఈ ఖల్లాస్ గర్ల్ రూటు అటా? ఇటా?

"ఆ! అయితే ఏమిటి?" అన్నాడు కొంచెం విసుగ్గా.

ఎందుకంటే ఈ ఆనందరావుకన్నా ఆయనే కాస్త ఎర్రగా ఉన్నాడు. వయసు పైబడిన చాయలు కూడా పెద్దగా లేవు.

"మొదట్లో మావాళ్ళు ఆయనకే ఇద్దామనుకున్నారు. అయితే వాళ్ళ వాళ్ళను ఆవహించిన కట్నపిశాచి ఈ సంబంధాన్ని కుదరనివ్వలేదు. చాలా మంచివాడు. చాలా ఏళ్ళ తరువాత ఇప్పుడు కలిసి, పాత జ్ఞాపకాల్ని కదిపాడు" అంది ఇందుమతి.

ఈ మాటలకు తనేదో పెద్దగా నష్టపోయినట్లుగా ఇందుమతి భావించుకుంటున్నట్లుగా అనిపించింది ఆనందరావుకు.

"ఆయనంటే నీకు అంత ఇష్టమా!" అనబోయి -

"ఆ సంబంధం తప్పిపోయినందుకు ఇన్నాళ్ళూ బాధపడుతూ వచ్చావా?" అన్నాడు.

"నాకెందుకండీ బాధ. [illegible], శ్రీరామచంద్రుడిలాంటి వారూ నాకు భర్తగా లభించాక!" అంది ఇందుమతి.

ఆమె వాడిన శ్రీరామచంద్రుడి లాంటివారు అన్న మాటకు అతని మనసు కాస్త కలుక్కుమన్నా, ఆమె పొగడ్తకు మాత్రం 'హమ్మయ్య' అనుకున్నాడు పొంగిపోయి.

"మీకు పరిచయం చేద్దామనుకున్నాను. అయితే ఆయనే ఏదో రోజు మన ఇంటికి వస్తానని అడ్రసు తెలుసుకున్నాడు. పైగా చాలా దూరం పోవాలిట. భార్యా వియోగంతో బాధపడుతు న్నాడు. పిల్లా పాపా ఎవరూ లేరట. వంటా వార్పూ ఆయనేనట." అంది గబగబా నడుస్తూనే జాలిగా.

"పాపం అలాగా!" అని ఆనందరావు అంటూండగానే ఇల్లు దగ్గరకొచ్చింది. తాళం తీసుకొని ఇద్దరూ ఇంట్లోకి నడిచారు.

* * *

మందాకిని రాకపోకలూ, మందహాసాలతో ఆనందరావు బేరసారాలు, మానసిక సరసాలతో కొన్ని రోజులు దొర్లిపోయాయి. ఒకనాడు ఆనందరావు పొద్దున్నే హెయిర్ కటింగ్ సెలూన్‌కు వెళ్ళాడు. ఉద్యోగంలో ఉన్నప్పుడు క్రాపు చేయించుకునేందుకు టైము లేక, ఆ ఒక్క ఆదివారమూ బద్ధకిస్తూ మూడు నాలుగు నెలలకొకసారి వెళ్ళొస్తుండేవాడు. ఇప్పుడు కావాల్సినంత టైముంది కనుక తప్పనిసరిగా నెలకోసారి సెలూన్‌కు వెళ్లడం, హెయిర్ డై కూడా అక్కడే వేయించుకొని రావడం సాగించాడు.

ఇందుమతి ఇంటి పనిలో లీనమైంది.

"ఇందుమతిగారూ!" అంటూ, ఆ వేళ ఓంకారక్షేత్రంలో కనిపించిన ఆయన వచ్చాడు.

"ఓ జగన్నాథంగారా! రండి, రండి" అంటూ ఆహ్వానించి వరండాలోనే ఉన్న కుర్చీ చూపించింది.

"మా వారు సెలూన్‌కు వెళ్ళారు. వస్తారు కూర్చోండి" అంటూ మంచినీళ్ళు తెచ్చి ఇస్తూ, పేపరు కూడా ఇచ్చింది.

"అలాగే కూర్చుంటాను" అంటూ పేపరు తెరిచాడు చదవడానికి. ఇందుమతి లోపలికి పోబోతుండగా, కూరల తట్టతో మందాకిని లోపలికి వచ్చింది. వస్తూనే జగన్నాథాన్ని చూసి కంగారుగా వెంటనే చకచకా నడుచుకుంటూ బయటకు వెళ్ళిపోయింది.

"కూరలిచ్చిపో" అన్న ఇందుమతి మాట కూడా వినకుండా.

"ఇది ఇప్పుడు ఈ పేటలో తిరుగుతోందా?" అన్నాడు జగన్నాథం.

"ఈ అమ్మాయి మీకు ముందే తెలుసా?" అడిగింది ఇందుమతి.

"తెలియడమేమిటి" అంటూ మందాకిని గతాన్ని ఇందుమతికి పూర్తిగా వివరించాడు.

"అందుకా మిమ్మల్ని చూడగానే పరుగు లంకించుకుంది" అంది ఇందుమతి లోపలికి వెళ్తూ ఆశ్చర్యంగా. జగన్నాథం తిరిగి పేపరు చదవడంలో లీనమైనాడు. మరో అర్ధగంట గడిచాక డై కొట్టుకొని వచ్చిన ఆనందరావును చూసిన జగన్నాథానికి మతిపోయింది. ముందు ఎవరో అర్థంకాక తరువాత ఆయనే అయ్యుంటాడనుకున్నాడు.

"ఇందుమతి ఎంత అదృష్టవంతురాలో! తనకన్నా చిన్నవాణ్ణి చేసుకుంది" అని అనుకుంటూ, ఆనందరావు షోకును చూసి అసూయపడుతూ "నమస్కారమండీ!" అంటూ కుర్చీలోంచి లేచాడు జగన్నాథం.

"ఓ! మీరా! మా ఆవిడ మీ గురించి అంతా చెప్పింది. కూర్చోండి.. కూర్చోండి. స్నానం చేసి వస్తాను" అంటూ బాత్‌రూమ్ వైపు నడిచాడు ఆనందరావు. మరి కాసేపట్లోనే స్నానం చేసి వచ్చిన ఆనందరావుకూ, జగన్నాథానికీ కాఫీలు తెచ్చి ఇచ్చింది ఇందుమతి. కాసేపు ఇద్దరూ పిచ్చాపాటీ మాట్లాడుకున్నారు.

"ఇక నే వెళ్ళొస్తానండీ" అంటూ లేచాడు జగన్నాథం.

"అదేమిటి అప్పుడే వెళ్తారా? భోంచేసి వెళ్లండి" అన్నాడు ఆనందరావు.

"ఈసారికి వదిలేయండి, మరోసారి వస్తాను" అన్నాడు జగన్నాథం.

"సరే మీ ఇష్టం" అన్నాడు ఆనందరావు.

# మా ఊళ్లో...

తెల్లారుతుంది ప్రాంగణంలో ముద్దమందారం
పక్కుమంటుంది
మంచుతెరపై మల్లెపూవు గందవొడిని
పంచుకుంటుంది
తలవాకిలి తలుపు ముందు గడపమీద శ్రీరాగం
చిందుతుంది
సగం తెరిచిన కిటికీలోంచి చలిగాలి
ఊర్పుగుర్తుల్ని వెతుకుతుంది

* * *

చిరుదరహాసపు సిగ్గులో నగ్న పదాల ఉద్విగ్నత
ఉరకలేస్తుంది
మరుదంకుర మాధ్యమంతో మనసుకు
ప్రత్యుపదాహం వేస్తుంది
ఆరు పబ్బు కౌశికాన జాజాల మొరవంక
జమిలిగా మోగుతుంది
కారుమబ్బు కైశికాన కలిగి తురిమే నెలవంక
జాలిగా వేగుతుంది

* * *

పూలు నవ్వుతుంటే తొలి చినుకు ఎదలోపల
పడుతుంది
గువ్వ గొంతెత్తుతుంటే చిలిపి గుబులు గుండె
తలుపు తడుతుంది
తొంగలిరెప్పల చివరన కలవాకల జాను కదురు
తిరుగుతుంది
దృశ్యంమీద లలి చూపుల కుంచె కులుకుల
ఒడుపై ఒరుగుతుంది

* * *

రాలి పడుతున్న పండుటాకుల గలగలల్లో
దయారసం వినిపిస్తుంది
పల్లవిస్తున్న ఎండు కొమ్మల్లో నవజీవన
సౌందర్యం కనిపిస్తుంది
మొగ్గ పూవైపోతున్న నెరతావుల కైసేతలో
శృంగారం రవళిస్తుంది
సిగ్గు ఒరిపిడి బుగ్గమీద అరుణ పలాశం
అలవోక పవళిస్తుంది

* * *

చినుకులిపి పుడమి గుండెల మీద శాలేయ
కావ్యసౌరభం ప్రకటిస్తుంది
గుండె తడి నెరదలోని గింజ మొదట వచ్చిన
రెండాకులతో నమస్కరిస్తుంది
చంద్రుణ్ణి తాగిన గంగ మా కోనేట్లో కలవలమీద
వెన్నెల్ని ఆరబోస్తుంది
రెండు కొమ్మ, వా తెరల తీయదనం పూవు
పూవులో మధువును పారబోస్తుంది

* * *

వలపు వలకాకలో కాగి పరాగమైన సందెపై
దలికి సాలుపోస్తుంది
పూలు చల్లుకుంటూ రాజా వస్తుంటే ఆశావశ
అవశంగా వలువని వదిలేస్తుంది
కలల లోగిలి కలికి ప్రతిరూపుతో అద్దానికి
అభ్యంజనం చేయిస్తుంది
చీకటి పడుతుంది, వాలు జడ వంపు
నాగరికతను మెలికలు వేయిస్తుంది

\- సాంధ్యశ్రీ

జగన్నాథం వెళ్ళాడు.

"కూరలు తీసుకున్నావుటోయ్" అన్నాడు మందాకిని వచ్చిందో లేదో తెలుసుకుందుకు.

"ఈ జగన్నాథంగార్ని చూసి, భయపడి పరుగెత్తుకుంటూ వెళ్ళింది. ఇంకేం కూరలు. ఇక మన ఇంటి ఛాయలకు కూడా రాదు" అంది ఇందుమతి.

ఆ మాటతో షాకయ్యాడు ఆనందరావు. తన షోకైన క్రాపును చూసి మందాకిని మరీమరీ మురిసిపోతుందన్న ఆయన ఆశ అడియాస అయినందుకు మనస్థిమితాన్ని కోల్పోయాడు. ఈ జగన్నాథం ఇటువంటి విషయాల్లో తనకన్నా సీనియర్‌లా ఉన్నాడే.. చూడ్డానికి ఎంత పెద్దమనిషిలా ఉన్నాడు. మందాకిని గురించి ఇందుమతికి ఏం చెప్పాడో అనుకుంటూ,

"ఎందుకలా వెళ్లింది? ఆయనేం చెప్పాడు?" వేగంగా అన్నాడు ఆనందరావు.

"ఇన్నాళ్ళూ వాళ్ళ పేటలోనే తిరిగేదట. ఇప్పుడు మన పేటకు దాపురించింది." అంది చిరాగ్గా ఇందుమతి.

"విషయం చెప్పు" ఆదుర్దా ఎక్కువైంది ఆనందరావుకు.

"దాని మైకంలో పడ్డవాళ్లంతా పిచ్చికుక్కల్లా వెంటబడి, పుచ్చు కూరలు కొనుక్కుంటూ చచ్చుపీనుగుల్లా తయారవుతున్నారట" అంది వెటకారంగా ఇందుమతి.

"ఇంకా?"

"ఇంకా ఏమిటి నా బొంద. ఈయన పెళ్ళాం లేనివాడని తెలిసి, వంటింట్లోకొచ్చి వంట చేసి పెట్టనా అందట" అంది జగన్నాథం చెప్పినదంతా చెప్పేసినట్లేననుకుంటూ.

"ఛాన్సు పాడు చేసుకున్నాడా పిచ్చోడు" అని పైకి అనబోయి లోపలే అనుకొని "చేయించుకు తిన్నాడా?" అని అడిగాడు.

"మీకున్న పిచ్చి లక్షణాలు లేనివాడయినందున చీవాట్లు పెట్టి మరీ తరిమేశాడట" అంది ఆయన మంచిని మెచ్చుకుంటూ.

"నేనేం చేశానంటావ్?" తన సంగతి పసిగట్టేసిందని తెలుసుకొని ఏమానాలో తోచక బిక్కమొగం వేసుకొని అన్నాడు ఆనందరావు.

"మగాళ్ళ దగ్గర ఆడాళ్ళు,ఆడాళ్ళ దగ్గర మగాళ్ళు బేరాలు చేయకూడదని ఈ మధ్య పదేపదే అంటూ వస్తోంది పక్కింటి పద్మావతమ్మ పిన్నిగారు. ఎందుకా అనుకునేదాన్ని, ఇప్పుడర్థమైంది మిమ్మల్ని చూసేనని. మీ బేరం సంగతి బజారంతా తెలిసిపోయింది. అఘోరించండి. పరువు తక్కువ పన్లూ మీరూను" అంటూ చాలా విసురుగా లోపలికెళ్ళిపోయింది ఇందుమతి. పక్కింటి పద్మావతమ్మకు కూడా తన వ్యవహారం తెలిసిపోయిందన్న మాటతో నోట మాట రాలేదు ఆనందరావుకు.

రిటైరయినవాళ్ళు ఆధ్యాత్మిక చింతనతో కాలక్షేపం చేయాలిగానీ, ప్రకృతికి లోబడి, ఇలాంటి వికృత చేష్టలతో కాలాన్ని వృథా చేసుకోకూడదనే సత్యాన్ని గ్రహించగలిగాడు. ఆనాటి నుంచీ లెంపలేసుకొని, మందాకిని స్మరణ మాని మాధవుని స్మరణ ఆరంభించాడు ఆనందరావు. ☆

